# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 10 ఆగష్టు 2025


## ఘనంగా రాఖీ పౌర్ణమి.

చిట్వేలి, ఆగస్టు 9, ప్రభాతవార్త:



అన్నా చెల్లి బంధాన్ని తెలుపుతూ శ్రావణమాసంలో విశిష్టతను చాటే రాఖీ పండుగను శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అక్కా చెల్లెళ్ళు తన అన్న తమ్ముళ్లకు తమ అనురాగ ఆప్యాయతలను చాటుతూ సోదరుని శ్రేయస్సు ను, ఉన్నతిని కోరుతూ రాఖీ కడతారు. సోదరుడు తన సోదరికి కష్టసుఖాలలో తోడుగా నిలుస్తానని వాగ్దానం చేయడం ఈ పండుగ విశేషం. అలాగే చిరు కానుకలతో సోదరిని సంతోష పెట్టడం సోదరుడు వంతవుతుంది.చిన్నతనం నుంచే వారి ఇరువురి బాంధవ్యాన్ని పెంపొందించడంలో తల్లిదండ్రులు మూలం. ఇట్టి వేడుక ప్రతి గ్రామం, ప్రతి ఇంట జరుపుకోవడం మరింత విశేషంగా చెప్పవచ్చు.

## ఈ ప్రాంతంపై కపట ప్రేమ చూపించిన గత పాలకులు

అభివృద్ధి పేరుతో దోచుకు న్న వైనం

టిడిపికి అడుగడుగునా బ్రాహ్మ రథం పడుతున్న ప్రజలు

మంత్రి కొలుసు పార్థసారథి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి

పులివెందుల , ఆగస్ట్ 9, ప్రభాత వార్త:

వైయస్ జగన్ కు పులివెందుల ప్రాంత ప్రజలపై కపటి ప్రేమ తప్ప ప్రేమ లేదన్నారు, అభివృద్ధి చేయకుండా మోసం చేశారని, తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ ఉందని గృహ నిర్మాణ, ఐఅండ్‌పిఆర్ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం మధ్యాహ్నం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి సవితమ్మ తో పాటు అనంతపురం జిల్లా టిడిపి నాయకులు సాంబశివుడు కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ బయట ప్రాంతం వారు ఈ పులివెందుల ప్రాంతంలో తెలుగుదేశం పార్టీకి ఆదరణ ఉండదని అనుకోవడం జరుగుతుందని, కానీ నేను వచ్చి ఇక్కడ స్థానిక నాయకులతో పలు గ్రామాలకు పర్యటించిన ప్రతిచోట తెలుగు దేశం పార్టీకి మంచి ఆదరణ ఉందని ఎక్కడ చూసినా ప్రజలు స్వాగతం పలుకుతున్నా. జడ్పిటిసి ఉప ఎన్నికలలో మా రెడ్డి లతారెడ్డి తప్పక విజయం సాధిస్తుందని మంత్రి అన్నారు. వైయస్ జగన్ తన సొంత నియోజకవర్గంలోని ప్రజలకు కూడా న్యాయం చేయలేక పోయారని, ఇక్కడ కనీస అవసరాలు కూడా తీర్చకుండా కాలయాపన చేస్తూ కేవలం బటన్లు నొక్కడానికి పరిమితమయ్యాడే తప్ప ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయలేదు అన్నారు. వైసీపీ నుంచి టిడిపిలోకి వచ్చిన వారి పొలాల వద్ద రోడ్లకు అడ్డంగా గోడలు కట్టడం మరియు పొలాల్లోకి వెళ్లకుండా అడ్డగించడం అప్పులు బలవంతం చేయడం ఇలా అనేక రకమైన కారణాలతో ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. ఎన్ని ఇబ్బందులు చేసిన ప్రజలు ఒకసారి ఓటు వేయాలని నిర్ణయించుకుంటే వారిని ఎవరు ఆపలేరని తప్పక ఈ ఉప ఎన్నికలలో కూటమి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి విజయం సాధిస్తుందని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో ఇటు రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి వైపు ముందుకు వెళుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలన్నీ దరిదాపు పూర్తి అయ్యాయి అని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమం కోసం ఎప్పుడు ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు. అరటిపండు నిల్వ ఉంచే కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసి, పనులు పూర్తి చేయలేదన్నారు.

# చేనేత కార్మికులు అండగా ప్రభుత్వం







రాజంపేట ఆగస్టు 9 ప్రభాతవార్త

చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ, కొత్త మాధవరం లో సమస్యలు పరిస్కరిస్తామని, కూటమి అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డిని గెలిపించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కోరారు. అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని భరోసా ఇచ్చారు. ఒంటిమిట్ట జడ్పిటిసి అభ్యర్థి గెలుపు ప్రచారంలో భాగంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు , తంబళ్లపల్లి ఇంచార్జ్ జయచంద్రారెడ్డిలు కొత్త మాధవరంలో పాల్గొన్నారు. చేనేత కార్మికులతో వారు సమావేశం అయ్యారు. చేనేతలు అంటే కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక బాధ్యత ,ప్రేమ అని,అలాంటి నేతన్నలు ఉండే మాధవరం లో ఉన్న సమస్యలు పరిష్కరించడం మా బాధ్యత అని తెలియజేశారు. ఈ సందర్భంగా మాధవరం ప్రజలు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.తమకు బస్ షెల్టర్ కావాలని,దేవాలయం నిర్మాణానికి సహకారం ఇవ్వాలని,ఆక్రమిత భూములను విడిపించి ప్రజలకు అందించాలని,చేనేతలకు ప్రభుత్వం నుండి మద్దతు కావాలని కోరారు. అంటేనే స్పందించిన మంత్రి దేవదాయ శాఖ మంత్రితో అక్కడికక్కడే మాట్లాడి నిర్మాణానికి పూర్తి మద్దతు ఇస్తామని ప్రకటించారు. అలాగే మంత్రి మండిపల్లి శాఖ అయిన బస్ షెల్టర్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇక ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే చేనేతల అంశంలో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా అండగా ఉంటారని హామీ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, అక్రమార్కులు, అవినీతిపరులకు ఓటు వేస్తే దోచుకోవడం తప్ప అభివృద్ధి చేయరని, ఇన్నాళ్ల వైకాపా నాయకులు దోచుకున్నారో లేక అభివృద్ధి చేశారో ప్రజలు చూశారని, కూటమి అభ్యర్థికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే మండల అభివృద్ధితోపాటు అన్ని రకాల సమస్యలు పరిష్కరించాలని తాము సిద్దంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్టినగడ్డకు సేవ చేయడం గొప్ప గుణం

రాజంపేట ఆగస్టు 9 ప్రభాతవార్త

చేతన ఫౌండేషన్ సేవలు అమూల్యమైనవని,సొంత గడ్డకు సేవలు చేయడం గొప్ప అదృష్టమని, తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన పేదలకు ఆపన్న హస్తం అందించేందుకు అమూల్యమైన పరికరాలు పంపిణీ చేసి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారని కర్నూల్ డిఐజి కోయ ప్రవీణ్ కొనియాడారు. శనివారం రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేతన ఫౌండేషన్ ద్వారా కాళ్ల చేతులు లేని వారికి కృత్రిమ కాళ్లు , చేతులు , పేద మహిళలకు కుట్టు మిషన్లు, రోడ్డుపై వ్యాపారం చేసుకునే వారికి తోపుడు బండ్లు , విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేసే కార్యక్రమాన్ని డీఐజీ కోయ ప్రవీణ్ , రాజంపేట సబ్ కలెక్టర్ భావనతో కలిసి చేతన ఫౌండేషన్ చైర్మన్ నీలిమా చనుమోలు, వేమన సతీష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ విదేశాలలో స్థిరపడి, ఉన్నతంగా ఎదిగినా కూడా పుట్టినగడ్డకు సేవ చేయాలనే గొప్ప గుణం ఉన్న ప్రముఖ ఎన్నారై, తానా మాజీ అధ్యక్షులు సతీష్ వేమన దంపతులదన్నారు. ఉన్నతంగా ఎదిగితే సొంతవారినే మరిచిపోయే రోజుల్లో తను పుట్టి పెరిగి,చదువుకున్న సమాజానికి సేవ చేయాలనుకునే వారు ఎంతో అదృష్టవంతులన్నారు. ఆ సేవలను అందుకునే అవకాశాన్ని పొందిన రాజంపేట ప్రజలు కూడా అదృష్టవంతులు అని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన అన్నారు. అనంతరం ఎన్నారై,





తానా మాజీ అధ్యక్షుడు సతీష్ వేమన మాట్లాడుతూ తాను ఇంతగా ఎదగడానికి అవకాశం కల్పించిన నా సొంత ప్రాంతానికి కొంత సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. అనంతరం చేతన ఫౌండేషన్ ప్రతినిధులు, వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మీదేవి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినిలకు 50 సైకిళ్ళు, బజార్లో వీధి వ్యాపారులకు 50తోపుడు బండ్లు, దివ్యాంగులకు 60 మందికి కృత్రిమ పాదాలు, మహిళలకు చేయూతనందించాలనే ఉద్దేశంతో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.

## కూలిన కల్వర్టు నిలిచిపోయిన రాకపోకలు

సిద్ధవటం ఆగస్టు 9 ప్రభాతవార్త



బద్వేల్ నుండి కడపకు వెళ్లే మార్గంలో సిద్ధవటం ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపాన శనివారం 1:30 ప్రాంతంలో కల్వర్టు కూలిపోవడంతో బస్సులో ప్రయాణిస్తున్న మహిళలు వృద్ధులు పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు బద్వేల్ నుండి కడపకు వెళ్లే రాకపోకలు నిలిచిపోయాయి. ఇటీవల వర్షాలు కురవడంతో కొండ ప్రాంతం నుండి వర్షపు నీరు రావడంతో కల్వర్టు కూలిపోయినది అదృష్టవశాత్తు ఆ కల్వర్టు మీద వెహికల్ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినది ఈ రహదారి వెంట నెల్లూరు విజయవాడ ఒంగోలు కావలి వింజమూరు తదితర ప్రాంతాలకు వెళ్లే రహదారి కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పదు కూలిన కల్వర్టు గురించి కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సంబంధిత అధికారులను అడిగి త్వరగా మరమ్మతులు చేయాలని ఆదేశించినట్టు తెలిసింది. మండల జిల్లా అధికారులు మరియు పోలీసులు దగ్గర ఉండి యుద్ధ ప్రాతిపదిన పనులను చేస్తున్నారు.









## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం..

సుండుపల్లె, ఆగస్టు 09, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆహ్వానం మేరకు కలెక్టర్ కార్యాలయమునకు వెళ్లడం జరిగిందని అన్నమయ్య జిల్లా ఉత్తమ రైతు అమ్రూ నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎరుకల, ఏ నాది, సుగాలి, నక్కల ఈ కులాల అభివృద్ధి గురించి మాట్లాడడం జరిగిందని వారికి కావాల్సి న మోలిక సదుపాయాల గురించి రేషన్ కార్డు తో పాటు ఆధార్ కార్డు, వాళ్ళు ఉండడానికి పక్కా గృహాలు నివాస స్థలము సాగు భూమిలేని వారికి ప్రభుత్వ సాగుభూమి ఇవ్వాలని మేము కోరడం జరిగింది. ఆర్వో ప్లాంట్ తండాల నందు మంచినీటి శుద్ధి ట్యాంకును ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఏర్పాటు చేయమని కోరడం తెలియజేశారు. తరువాత డి టి డబ్ల్యూ మేడం తో పై విషయాలను క్లుప్తంగా వివరించడం జరిగినదని మేడం తప్పనిసరి నా వంతు సహాయం చేసి కలెక్టర్ గారికి నివేదిక పంపిస్తానని మాతో చెప్పడం జరిగినదని ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర గిరిజన నాయకుడు ఆనంద నాయక్ ఎస్టి నాయకులు హాజరు కావడం జరిగినది








### ఒంటిమిట్టలో

## సార్వత్రిక ఎన్నికలను తలపించేలా

'ఓటుకు నోట్ల' పంపిణీ

ప్రేక్షక పాత్ర పోషించిన పోలీసులు

రాజంపేట, ఆగస్టు 9, ప్రభాతవార్త:

ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నిక టీడీపీ, వైసీపీకి ప్రతిష్టాత్మకంగా మారడంతో సార్వత్రిక ఎన్నికలను తలపించేలా ఓటుకు నోట్ల పంపిణీ జోరుగా జరుగుతోంది. పట్టపగలే గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఓటుకు నోట్లు పంపిణీ జరిగాయి. మండల కేంద్రమైన ఒంటిమిట్టలో శనివారం నోట్ల పంపిణి, సొమ్ము పంపిణీ జోరుగా జరిగింది. సార్వత్రిక ఎన్నికల్లో ఓటుకు 3వేలు పంపిణీ చేసి రికార్డు సృష్టించి విజయం సాధించిన పార్టీ జడ్పీటీసీ ఎన్నికల్లో కూడ ఏ మాత్రం తగ్గకుండా ఓటుకు 2వేలు పంపిణీ చేసింది. ప్రధాన రాజకీయ పక్షం కంటే ముందుగా నోట్ల పంపిణి జరిగింది. కోట్ల రూపాయలు ఓటర్లకు చేరింది. ఇప్పటికే మండలం అంతా దాదాపు ఓటర్లకు పంపిణీ చేసినట్లు సమాచారం. మరోవైపు పోలీసులు ఓటర్లకు పెద్దఎత్తున సొమ్ము పంపిణీ చేస్తున్న ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. ఓ సీఐ, ఎస్ఐ మండల కేంద్రంలో ఉన్న కనీసం నోట్ల పంపిణీ విశయం కూడ తెలుసుకోకపోవడం విశేశం. దీనిపై పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదులు కూడ వెళ్లినట్లు సమాచారం. మండలంలో 24వేల 606 ఓట్లు ఉన్నాయి. కనీసం 70శాతం ఓట్లు పోలయ్యే అవకాశాలు కనినపిస్తున్నాయి. ఈ లెక్కన చూస్తే ఇప్పటికే కోటిన్నర సొమ్ము ఓటర్లకు చేరినట్లు తెలుస్తోంది. మరోవైపు రేపు ఎన్నికల ప్రచారానికి గడువు ముగియనున్న నేపధ్యంలో ముందు జాగ్రత్తగా ఆ రాజకీయ పక్షం సార్వత్రిక ఎన్నికల్లాగానే ముందుగానే పంపిణీ ప్రారంభించి రేపటి లోగానే పూర్తి చేసేందుకు ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేసింది. ఓటుకు 2వేలు చూసి ఓటర్లు ఆనందంతో ఉన్నారు. ఎప్పుడూ లేని విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇంత పెద్దఎత్తున ఓట్లకు నోట్ల పంపిణీ జరగడం విశేశం. ఈ వ్యవహారంలో ఒంటిమిట్ట కేంద్రంలో పనిచేస్తున్న ఓ పోలీస్ అధికారిపై ఇప్పటికే పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇకపోతే మరో రాజకీయ పక్షం నేటి నుంచి నోట్ల పంపిణీ చేయనున్నట్లు సమాచారం.

## నియోజకవర్గాన్ని రాష్ట్రషంలోనే ముందంజలో నిలుపుదాం

- మూడేళ్లలో స్టీల్ ప్లాంట్ అందుబాటులోకి వస్తుంది
- నిరుద్యోగులకు మెండుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, ఆగస్టు 9, ప్రభాతవార్త:



జమ్మలమడుగు నియోజకవర్గం పరిధిలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం అనువైన నీటి ప్రాజెక్టులు, నదులు, కాలువలు, ఇసుక, గ్రావెల్ మరియు అనువైన వనరులు ఎన్నో ఉన్నాయని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు మండల పరిధిలోని కన్యతీర్థం వద్ద రాయలసీమ స్టీల్ ప్లాంట్ సంబంధించిన ప్రహరీగోడ నిర్మాణం జేఎస్‌డబ్ల్యూ కంపెనీ ప్రతినిధులు ఆధ్వర్యంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జిలు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం అనువైన భూమి, ఈటి ప్రాజెక్టులు పుష్కలంగా ఉన్నాయని నియోజకవర్గమంతా నేషనల్ హైవే రోడ్లు, గ్రామీణ ప్రాంతాలకు సైతం గ్రావెల్ రోడ్లు, తారు రోడ్లు ఉన్నాయన్నారు. అంతేకాకుండా జమ్మలమడుగు మున్సిపాలిటీకి, పక్కనే ఉన్న ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి మధ్యలోనే స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. మరో మూడేళ్లలో స్టీల్ ప్లాంట్ ప్రారంభించి మిలియన్ల టన్నుల కొద్ది స్టీల్ అందుబాటులోకి వస్తుందని అలాగే విద్యుత్తు కూడా తయారవుతుందన్నారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో సోలార్ ప్రాజెక్టులు గాలి మరల ప్రాజెక్టులు ఉన్నాయి తద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. అనంతరం టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గంలో స్టీల్ ప్లాంటు నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని ఆయన ఆదేశాల మేరకు తాను మరియు ఎమ్మెల్యే ఆది స్వయంగా వివిధ రకాల అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ఒక్కటే కాకుండా అనుబంధ ఫ్యాక్టరీలు కూడా భవిష్యత్తులో చాలా వస్తాయన్నారు. తద్వారా నిరుద్యోగులకు మరియు ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా వస్తాయని దీంతో జమ్మలమడుగు నియోజకవర్గ అభివృద్ధి రాష్ట్రంలోనే ప్రముఖంగా నిలుస్తుందన్నారు. కడప జిల్లాను ఆయా రకాల ఫ్యాక్టరీలు నెలకొల్పి లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జేఎస్‌డబ్ల్యూ ప్రతినిధులు రాయలసీమ స్టీల్ ప్లాంట్ కంపెనీ ప్రతినిధులు, మార్కెట్ యార్డు చైర్మన్ దేవగుడి నాగేశ్వర్‌రెడ్డి, ఎన్‌డీఏ కూటమి నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా "ప్రపంచ ఆదివాసీ దినోత్సవం" వేడుకలు

**పీలేరు, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

శనివారం ఏ.పి గిరిజన యానాది సేవా సంఘం మరియు ఏ.పి ఆదివాసి ఎరుకల సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో "ప్రపంచ ఆదివాసి దినోత్సవం" శనివారం ఘనంగా జరిగింది. స్థానిక బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద గిరిజన నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుండి స్థానిక నాలుగు రోడ్ల కూడలి వరకు ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సమయంలో జై గిరిజన", ఆదివాసి ఐక్యం – మా హక్కు, మా బలం","భూమి మా జీవనం – కాపాడాలి" వంటి నినాదాలతో ఊరంతా మార్మోగించారు. ర్యాలీలో గిరిజనుల సాంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ విద్యార్థులచే వేషధారణ రూపంలో ప్రదర్శించారు. ర్యాలీ అనంతరం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం మన గిరిజనుల చరిత్ర, సంప్రదాయాలను గుర్తు చేసే రోజు. మన పూర్వీకులు అడవులు, నదులు, పర్వతాలతో కలిసి జీవించారు. ప్రకృతి పరిరక్షణలో, పర్యావరణ సమతుల్యంలో గిరిజనుల పాత్ర అపారమైనది. కానీ కాలక్రమంలో మన భూములు, వనరులు, జీవనాధారం కోల్పోతున్నాం. ప్రభుత్వం మనకు హామీ ఇచ్చిన రాజ్యాంగ హక్కులను అమలు చేయాలి. భూ హక్కులు, అటవీ హక్కులు, విద్యా అవకాశాలు, వైద్య సదుపాయాలు ఇవన్నీ బలపరచాలి. యువత చదువులో, ఉపాధిలో ముందుకు రావాలి. మన భాష, సంస్కృతి, పండుగలు కాపాడుకోవాలి. ఈ ఐక్యతే మన బలం. గిరిజనుల అభివృద్ధి కోసం, తరతరాలకు మేలు జరిగేలా మనం కలిసి కట్టుగా కృషి చేయాలి." సభలో పలువురు నాయకులు, మహిళా ప్రతినిధులు, విద్యార్థులు కూడా మాట్లాడి గిరిజనుల సమస్యలు, పరిష్కారాలపై తమ



మాట్లాడుతున్న ఎరుకుల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ వర్మ

అభిప్రాయాలు వ్యక్తం చేశారు. చివరగా సంఘ ప్రతినిధులు ఐక్య పిలుపు నిచ్చి కార్యక్రమాన్ని ముగించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని సెలవుదినంగా ప్రకటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. పై కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు, కార్యనిర్వాహక అధ్యక్షులు గడ్డం శ్రీనివాసులు, గౌరవ అధ్యక్షులు జానం గంగిరెడ్డి, ఏ.పి ఆదివాసి ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస వర్మ, జిల్లా నాయకుడు కిల్లా విజయ్ కుమార్, యానాది మహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సావిత్రమ్మ, గిరిజన నాయకులు క్రాంతి కుమార్, నారాయణమ్మ, టేకుమంద రెడ్డప్ప, చుక్కలపాటి ఆదినారాయణ, కంబాల ఈశ్వరయ్య, మర్రిపాటి లోకేష్, పెద్దబ్బ, కుప్పం రాజేష్, తుపాకుల చంద్రయ్య, గిరిజన గురుకుల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రదీప్, ఏఎన్ఎం అరుణకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా శ్రీ శ్రీనివాసుని కళ్యాణం

**గాలివీడు, ఆగస్టు 9(ప్రభాతవార్త):**



పట్టణంలోని పెద్దూరు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీనివాసుని కళ్యాణం కన్నులపండుగ్గా జరిగింది. శ్రావణ మాసం మూడవ శనివారం సందర్భంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు రంగనాయకులు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను కళ్యాణవేదిక వద్దకు తీసుకొచ్చారు. వేదమంత్రోచ్ఛరణలు, మంగళవాయిద్యాల నడుమ విష్వక్సేన ఆరాధన, పుణ్య హవచనం, కంకణధారణ, యజమాని సంకల్పం, భక్తసంకల్పం, మహాసంకల్పం, మంగళసూత్రధారణను శాస్త్రోక్తంగా నిర్వహించారు. చివరిగా నక్షత్ర హారతి, మంగళహారతి కార్యక్రమంతో కల్యాణ ఘట్టం ముగిసింది. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నప్రసాదాలను వితరణ గావించారు.

## పింఛా ప్రాజెక్టులోకి నీరు..



**సుండుపల్లె, ఆగస్టు 09, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పింఛా ప్రాజెక్టులోకి ఇటీవల కురిసిన వర్షాలు వలన వరద నీరు చేరింది. ప్రాజెక్ట నీటి సామర్థ్యం 1000 అడుగులు ఉండగా శనివారం ఉదయానికి 993.90 అడుగులు నీటి నిల్వ ఉందని జల వనరుల శాఖ ఏ ఈ నాగేంద్ర నాయక్ తెలిపారు. ఎడమ కాలువ ద్వారా 1 క్యూసెక్కు నీరు వెళ్ళగా కుడికాలువ ద్వారా 6 క్యూసెక్కుల నీరు వ్యవసాయ పొలాలకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా కావిల్ల పండగ మహోత్సవం



**రామసముద్రం ఆగస్ట్ 9 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కర్నాల వీధిలో శనివారం భక్తిశ్రద్ధలతో కావిల్ల పండగ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.కావిల్లు సమర్పించే భక్తులు ఉపవాస దీక్షలతో ఉదయమే దిగువపేట వెలసిన శ్రీ చంద్రశేఖర స్వామి ఆలయం దగ్గంకి వెళ్లి డ్రమ్స్ వాయిద్యాలతో వేద మంత్రాలతో శ్రీ సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి. పసుపు వస్త్రాలు ధరించి కావిల్లును పూజించి వాయిద్యాల నడుమ హరోం హర హరోంహర వేల్ మురుగన్ అంటూ స్వామి వారిని దీక్షలతో పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి పురవీధుల్లో కావిళ్లతో ఊరేగింపు చేశారు. గ్రామంలోని గ్రామస్తులు కావిల్లకు పూజలుచేసి కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. తమిళనాడులోని తిరుత్తనిలో వెలిసిన సుబ్రహ్మణ్యం స్వామి కొండకు బయలుదేరి వెళ్లి అక్కడ స్వామివారికి కావిల్లు సమర్పించి ముడుపులు చెల్లిస్తారు.కావిల్ల మహోత్సవం వేడుకను చూసేందుకు బంధుమిత్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం..



**బ్రహ్మం గారి మఠం ఆగస్టు 09 ప్రభాతవార్త:**

జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం నుంచి ప్రతి నెల 9 వ తేదీన ప్రభుత్వ వైద్యశాల కు వచ్చే గర్భవతులు బాలింతలు వైద్యపరీక్షల కు వచ్చే వారికి ఆకలి కడుపుతో వెళ్లకూడదని పిట్ పర్సన్ శంకర్ బాలాజీ వారికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం కు పులిహోర పెరుగన్నం అరటి పండును ఆహారం తీసుకెళ్ళి అందజేయడం జరుగుతుంది. ఆహారం ను వైద్యాధికారి సంపత్ చేతుల మీదుగా అందజేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు బ్రహ్మం గారి ఆలయం పిట్ పర్సన్ శంకర్ బాలాజీ ముందుకు వచ్చి భోజనం సదుపాయం ఏర్పాటు చేయడం మంచి సంతోష్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఈశ్వరయ్య అచారి సిబ్బంది పవన్ కుమార్ గౌడ్ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్ యూనివర్సిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన కార్యక్రమం




**కురబలకోట ఆగస్టు 9 ప్రభాతవార్త**

మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్) లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), మహిళా ఎంపవర్మెంట్ సెల్తో కలిసి, నర్చరింగ్ మైండ్స్, ఎంపవరింగ్ ఫ్యూచర్స్ అనే అంశం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మరియు రిసోర్సు పర్సన్గా ప్రముఖ సైకాలజిస్ట్ మరియు స్టూడెంట్ కౌన్సెలర్ డాక్టర్ అన్నమరెడ్డి చాముండేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సెషన్ లో ఆమె మాట్లాడుతూ ఒత్తిడి నిర్వహణ, తోటివారి ప్రభావం మరియు మానసిక ఆరోగ్య సంరక్షణ కోసం ఆచరణాత్మక వ్యూహాలతో పాటు, భావోద్వేగ శ్రేయస్సు, వ్యక్తిగత పరిశుభ్రత, డిజిటల్ క్రమశిక్షణ మరియు భావోద్వేగ స్థితిస్థాపకతపై విద్యార్థినులకు అవగహన కల్పించారు. నిజ జీవిత ఉదాహరణల తో విద్యార్థులు భావోద్వేగ మేధస్సును అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం సంస్థాగత శ్రేయస్సు అనేది విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది మధ్య ఉమ్మడి బాధ్యత అని, ఇది ఆరోగ్యకరమైన విద్యా భవిష్యత్తు కోసం పాల్గొనేవారిని సానుభూతి, క్రమశిక్షణ మరియు స్వీయఅవగాహనతో ఎదగడానికి ప్రేరేపిస్తుంది. నేటి వేగవంతమైన మరియు పోటీ ప్రపంచంలో, యువతులను జీవితంలోని సవాళ్లకు సిద్ధం చేయడానికి విద్యా విజయం మాత్రమే సరిపోదు అని, విద్య యొక్క నిజమైన సారాంశం మనస్సును పెంపొందించుకోవడంలో, భావోద్వేగ మేధస్సు, మానసిక బలం మరియు స్వీయ అవగాహనను అభివృద్ధి చేయడంలో ఉంది అని అన్నారు. అదే సమయంలో ఆత్మవిశ్వాసం, స్థితిస్థాపకత మరియు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా భవిష్యత్తును శక్తివంతం చేయవచ్చని తెలిపారు. మనస్సులను పెంపొందించడం వల్ల యువతులు మానసికంగా బలంగా, భావోద్వేగపరంగా సమతుల్యంగా మరియు సామాజికంగా బాధ్యతాయుతంగా ఉన్నారని నిర్ధారిస్తుంది అని, భవిష్యత్తు సాధికారతపరచడం వలన వారు ధైర్యం, నైపుణ్యాలు మరియు విజయం సాధించాలనే దృఢ సంకల్పంతో ప్రపంచంలోకి అడుగుపెడతారు అని అన్నారు. ఇవన్నీ కలిసి, పెద్ద కలలు కనడమే కాకుండా ఆ కలలను సాధించే శక్తిని కలిగి ఉన్న మహిళల తరానికి పునాది వేస్తాయి అని తెలిపారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ చొక్కనాదన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. ధనలక్ష్మి పాల్గొన్నారు.

## రాఖీ పండుగ అనేది సోదర బంధానికి ప్రతీక

**ఎమ్మెల్యే షాజహాన్ బాషా**



**మదనపల్లి ఆగస్టు 9 ప్రభాతవార్త**

రాఖీ పండుగ అనేది కేవలం రక్షణ, ప్రేమ, ఆప్యాయత, నమ్మకాలకు ప్రతీక మాత్రమే కాదు, సోదర బంధానికి ప్రతీక అని మీ సోదరుడిగా, మీ కుటుంబంలోని ఒక సభ్యుడిగా నేను ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటానని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. మదనపల్లె నియోజకవర్గ సోదరీమణులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ టిడిపి కార్యాలయంలో ఘనంగా రక్షభంధన్ నిర్వహించారు. టిడిపి మహిళ నాయకురాల్లు ఎమ్మెల్యే రాఖీ కట్టి, స్వీట్స్ తినిపించి, దీవెనలు పొంది అభిమానాన్ని చాటుకున్నారు. ఈ పవిత్రమైన పండుగ సందర్భంగా మీ అందరూ నాపై చూపించిన ప్రేమ, అనురాగం నా హృదయాన్ని ఆనందంతో నింపిందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ విలువలకు ఆత్మీయత, అనురాగాలకు ప్రతీక రాఖీ పండుగ అని, ప్రేమ, అనుబంధంతో రక్షాబంధన వేడుకను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్ మార్క్డ్ కాపీని కూడా సర్టిఫైడ్ కాపీగా పొందవచ్చు

**(మద్రాసు హై కోర్టు తీర్పు)**

**బద్వేలు లీగల్, ఆగస్టు 09 ప్రభాతవార్త :**

వాది, భార్యాభర్తలైన ఇద్దరు ముద్దాయిలపై శాశ్వత నిషేధం విధించాలని తమిళనాడు స్టేట్ కరూర్ జిల్లా మున్సిఫ్ కోర్టులో దాఖలు చేసిన దావా ఓఎస్ నెం.430/2002 ను వాది దాఖలు చేసి జిల్లా కోర్టు కస్టడీ నుండి కొన్ని పత్రాలను తమకు పంపించాలని ప్రతివాదులు ఐఎ నెం.577/2002 ను దాఖలు చేశారు. దరఖాస్తుతో పాటు ప్రతివాదులు కరూర్ సబ్ కోర్టుకు ఇచ్చిన "పిర్యాదు" అనే పత్రం కాపీని కూడా దాఖలు చేశారు. సదరు పిర్యాదు పత్రం కావాలంటూ సర్టిఫైడ్ కాపీ కొరకు దరఖాస్తు చేయగా కేవలం మార్క్ చేయబడలేదనే ఒకే ఒక కారణంతో తిరస్కరించగా మరో సారి సివిల్ రూల్స్ ఆఫ్ ప్రాక్టీస్ రూల్ 127 ప్రకారం సదరు సర్టిఫైడ్ కాపీని పొందుటకు అర్హత కలదని తెలుపుతూ తిరిగి దరఖాస్తు చేయగా మరోమారు తిరస్కరించబడినందున సవాల్ చేస్తూ హై కోర్టు నందు అప్పీలు చేసినంతట పూర్వాపరాలను పరిశీలించిన న్యాయ స్థానం 1985 సంవత్సరం (ఎఐఆర్–1985, 112) గుజరాత్ హై కోర్టు ఇచ్చిన తీర్పు అనగా జగత్భాయ్ పంజాబ్ ఫాల్గీవాలా మరియు ఇతరులు ఎదిరి వి.విక్రమ్ భాయ్, పంజాబ్ ఫాల్గీ వాలా మరియు ఇతరులతో కూడిన వ్యాజ్యములో ఇచ్చిన తీర్పుతో ఏకీభవిస్తూ సివిల్ రూల్స్ ఆఫ్ ప్రాక్టీస్లో ఆర్డర్–62 మరియు ఆర్డర్–11 రూల్–15 ప్రకారం కోర్టులో సమర్పించిన ఏదైనా పత్రాన్ని తనిఖీ చేయవచ్చని స్పష్టంగానే పేర్కొనబడినదని సివిల్ రూల్స్ ఆఫ్ ప్రాక్టీస్లోని 62 మరియు ఆర్డర్–11 రూల్–15 లో పేర్కొన్న పదాలు విస్తృత స్వభావాన్ని కలిగి ఉన్నాయని, అంటే సూచించబడిన పత్రాలు గుర్తింపబడటమే కాకుండా కోర్టులో కూడా సమర్పించబడుతాయి కాబట్టి ఐఎ నెం.577/2002 వ్యాజ్యములలో పిటీషన్తో పాటు ప్రతివాదులు కోర్టులో సమర్పించిన అన్ని పత్రాల సర్టిఫైడ్ కాపీని తక్షణమే మంజూరు చేయాలంటూ కరూర్ అదనపు జిల్లా మున్సిఫ్ కోర్టు తీర్పును కొట్టివేస్తూ అన్ మార్క్డ్ కాపీని కూడా సర్టిఫైడ్ కాపీగా ఇవ్వవచ్చని తే.17.7.2003 దీన ఈ తీర్పును వెలువరించింది. (సిఎంపి నెం.180 81/2002) (కె.నాగరాజన్ ఎదిరి కె.రామస్వామి (తండ్రి సెన్నిమల్) రిపోర్టెడ్ ఇన్–2003, 3 ఎంఎల్జె 2011)

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

**సబ్ జైలర్ లక్ష్మణరావు**



**మదనపల్లి క్రైమ్ ఆగస్టు 9 ప్రభాతవార్త.**

ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మదనపల్లి సబ్ జైల్ సూపరింటెండెంట్ లక్ష్మణరావు సూచించారు. శనివారం ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో సబ్ జైల్లో కేర్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. వివిధ కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న ఖైదీలకు మత్తు పదార్థాల వాడకంపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల వ్యక్తిగత జీవితం నాశనం అవడమే కాకుండా, కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పాలు కావాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ జీవితంపై పడే ప్రభావం గురించి తెలుసుకోవాలన్నారు. ఎక్సైజ్ సిఐ భీమలింగా మాట్లాడుతూ మత్తు పదార్థాల వ్యసనం నుండి బయటపడటానికి ఉన్న మార్గాలు, అందుబాటులో ఉన్న సహాయ కార్యక్రమాల గురించి ఖైదీలకు వివరించారు. భవిష్యత్తులో మంచి పౌరులుగా మారడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై డార్కస్, జైలు అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో పి4బంగారు ప్రోగ్రాం



**మైదుకూరు, ఆగస్టు 09, ప్రభాతవార్త:**

మైదుకూరు మండలం నంద్యాలపేట గ్రామపంచాయతీలో పి4బంగారు కుటుంబాల గ్రామసభకు నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఆదిశేషారెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగినది.పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పి4 కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.ఈ గ్రామ సభకు సహాయ పతాక సంచాలకులు సుబ్బారెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో నాగేంద్రబాబు, ఏ.పి.ఎం జయరాజు, పంచాయితీ కార్యదర్శి మాలాద్రి,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.జె.ఈ,గ్రామ సచివాలయం సిబ్బంది, వి.ఓ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా మూడవ శ్రావణ శనివారం పూజలు

**శ్రీ నరసింహాస్వామిని దర్శించుకొన్న భక్తులు**

**మదనపల్లె, ఆగస్టు 9 ప్రభాతవార్త :**



పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీ వారినగర్లో వెలసియున్న శ్రీ అభయ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలో మూడవ శ్రావణ శనివారం పూజలు వైభవంగా జరిగాయి. స్వస్థిశ్రీ విశ్వావసునామ సంవత్సర శ్రావణ శుద్ద పౌర్ణమి మూడవ శనివారం సందర్భంగా శ్రీ అభయ లక్ష్మీ నరసింహాస్వామికి, అమ్మవారికి విశేష అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు రమేష్స్వామి, చైర్మెన్ దయ్యాల మల్రెడ్డిల ఆధ్వర్యంలో శ్రావణ మూడవ శనివారం పూజలు ఘనంగా జరిగాయి. హైగ్రీవ హోమం ఘనంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉదయం, రాత్రి వేళల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొన్నారు. అదే విధంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో మూడవ శ్రావణ శనివారం పూజలు వైభవంగా జరిగాయి. గోవర్ధనగిరి కొండపైన శ్రీక్రిష్ణ ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా పౌర్ణమి పూజలు ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు.

## అంజనేయ్య మన కోరికలు తీర్చవయ్య..

**వేలాది భక్తులతో నిండి పోయిన గాంధీదేవస్థానం..**

**వచ్చిన భక్తులకు సౌకర్యాలు కలిపించిన దేవస్థానం అధికారులు కమిటీ సభ్యులు**



**వేంపల్లి: ఆగష్టు 09: ప్రభాతవార్త**

శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం గండి క్షేత్రము, చక్రాయపేట మండలం, వైయస్సార్ కడప జిల్లా, శ్రావణ మాస మహోత్సవములు పురస్కరించుకొని శనివారం మూడవ శ్రావణ శనివారం సందర్భంగా శ్రీ స్వామివారిని దర్శించుకొనుటకు వేలాదిగా భక్తాదులు వి చ్చేయడం జరిగినది. భక్తాదులు అందరికీ తీర్థ ప్రసాదములు అందజేయడం జరిగినది. అలాగే ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనములను ఇటు వీరాన్నగట్టుపల్లి క్రాస్ వద్ద అలాగే అటు అడ్డలమర్రి క్రాస్ వద్ద నిలిపివేశారు దేవస్థానం తరపున అన్నదానం ఏర్పాట్లు మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగినది. దేవస్థానమునకు ఆర్జిత సేవా టికెట్ల వలన, లడ్డు మరియు పులిహోర ప్రసాదముల వలన, తాత్కాలిక షాపుల వలన మరియు అన్నదాన డొనేషన్ వలన రూ.25,73,543/లు. ఆదాయము దేవస్థానమునకు చేకూరినది. భక్తాదులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ డిపార్ట్మెంట్ వారు ట్రాఫిక్ నియంత్రణ చేసి ముందస్తు జాగ్రత్త లు తీసుకోవడం జరిగినది. అదేవిధంగా ఆరోగ్యశాఖ వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సేవలు అందించడం జరిగినది. వివిధ సేవా సంస్థల వారు, IIIగి కాలేజీ ఇడుపులపాయ వారు సేవలను అందించడం జరిగినది. దేవస్థానం పాలకమండలి చైర్మన్ శ్రీ కావలి కృష్ణ తేజ, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, సేవా కమిటీ మెంబర్ శ్రీ కల్లూరి వెంకటస్వామి, సేవా కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, ఆర్కే వ్యాలీఎస్ఐ వారి సిబ్బంది వారి వారి సేవలు అందించడం జరిగినదని ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారులు చర్యలు తీసుకున్నారు.



## వైభవంగా శ్రీవారి కల్యాణ మహోత్సవం



**బద్వేల్ అర్బన్ ఆగస్టు 09 ప్రభాతవార్త :**

బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలిసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రావణమాసం పురస్కరించుకుని శనివారం ఆలయ వేద పండితులు రమేష్ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండే స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక ద్రవ్యాలతో పంచామృత అభిషేకం, కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం జరిగింది, అనంతరం ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి,ఈవో రామలింగారెడ్డి మరియు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీవారి కల్యాణ మహోత్సవం కార్యక్రమాన్ని కనుల పండగగా నిర్వహించారు, శ్రవణ నక్షత్రం సందర్భంగా ప్రతినెల రామనబోయిన పుల్లయ్య సతీమణి కృష్ణమ్మ కుమారుడు మురళి యాదవ్ సతీమణి సునీత కుటుంబ సభ్యుల సహకారంతో కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండగగా నిర్వహించడం జరుగుతుంది, శనివారం స్వామివారి కళ్యాణ మహోత్సవంలో రామనబోయిన మురళి యాదవ్ సతీమణి సునీత కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు, శ్రావణమాసం సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవంలో పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలందరూ స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించుకుని తమ భక్తిని చాటుకున్నారు, స్వామివారిని దర్శించుకున్న భక్తులు అందరికీ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి మరియు కమిటీ నెంబర్లు ప్రత్యేక అన్న ప్రసాద్ కార్యక్రమం తీర్థప్రసాదాలను ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తోడేటి సుబ్బయ్య సతీమణి తిరుపతమ్మ కుటుంబ సభ్యులతోపాటు కమిటీ సభ్యులు జొన్నలగడ్డ శ్రీధర్, జయరాం రెడ్డి, తోపాటు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ స్కూల్స్కు లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వ చర్యలు

**కడప కార్పొరేషన్, ఆగష్టు 9 ప్రభాతవార్త:**



రాష్ట్రంలోని కూటమి సర్కార్ ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలకు లాభం చేకూర్చేలా జీవో జారీ చేయడం సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుడం రెడ్డి బాబు విమర్శించారు. శనివారం కడపలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో రెడ్డి బాబు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలు, హాస్టళ్లను విద్యార్థి సంఘాలు, బీసీ సంఘాలు, ఇతర సంఘాలు తనిఖీలు చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడాన్ని తప్పుపట్టారు. ప్రభుత్వ పాఠశాలు, హాస్టళ్లను కూడా పరిశీలించరాదని పేర్కొనడం సమంజసం కాదన్నారు. సంఘాలు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను సందర్శిస్తుంటే వాళ్లు భయపడి విద్యార్థులకు సరైన విద్యను అందిస్తారన్నారు. ప్రభుత్వం జీవో తీసుకురావడంతో వారు ఇక విచ్చలవిడిగా ఫీజులు పెంచుతారని విమర్శించారు. అధిక ఫీజులు, బుక్కులు, షూలు ఇలా ప్రతిది ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలు, కళాశాలలు అమ్ముతూ విద్యను వ్యాపారంగా మార్చారని ఆరోపించారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు సామాన్య ప్రజానీకానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాల దోపిడిని జిల్లా విద్యాశాఖ అధికారులు కట్టడి చేయాలని కోరారు. రూ. లక్షల కోట్లు విద్య ముసుగులో దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం స్కూల్లు, కళాశాలలు, హాస్టల్లో విద్యార్థి ఇతర సంఘాలకు ప్రవేశం లేదని తెచ్చిన జీవనం వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో దీక్షలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన

**కె.వి పల్లి ఆగస్టు 9 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని వాల్మీకిపురంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై మహిళా సంఘ సభ్యులకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ డిఎమ్హెచ్ఓ ఆదేశాల మేరకు అవగాహన కల్పించారు. మండలంలోని చింతపర్తి పిహెచ్సి పరిధిలోని విటలం గ్రామంలో నిర్వహిస్తున్న విలేజ్ ఆర్గనైజర్స్ సమావేశంలో హాజరైన మహిళా సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెచ్ఈఓ మహమ్మద్ రఫీ మాట్లాడుచు గర్భంలో ఉన్న పిండం యొక్క లింగం ఆడ లేక మగ అని తెలుసుకోవడం చట్టరీత్య నేరం ఇందుకు సహకరించిన గర్భవతికి, వైద్యులకు లేక ఇతర కుటుంబ సభ్యులకు, ప్రోత్సహించిన వారికి చట్టరీత్య జరిమానా తో పాటు జైలు శిక్ష కూడా అమలు చేస్తారణి అన్నారు. గర్భంతో ఉన్నపుడు స్కానింగ్ అనేది కేవలం పిండం యొక్క ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి రెడ్డెప్ప, సిహెచ్ఓ రెడ్డెమ్మ, ఏఎన్ఎమ్ నగరత్న, ఆశాకార్యకర్త శంకరమ్మ, సంఘమిత్ర శాహీన పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఘనంగా వార్శికోత్సవ వేడుకలు

**దువ్వూరు, ఆగస్టు 09, ప్రభాతవార్త:**



మండల పరిదిలోని మూడిళ్లపల్లె గ్రామ పంచాయతీలో గల పాత ఊరు పీరుసాబ్ పల్లెలో శనివారం ఏకశిల పట్టాభి రామ విగ్రహ ప్రతిష్ట ప్రథమ వార్శికోత్సవాలు శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వావి విగ్రహాలకు వేద మంత్రాలతో పూలతో అభిషేకం నిర్వహించారు. అలాగే చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలు, భక్తులు విశేశ సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా అక్కడికి విచ్చేసిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.